# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
27 సెప్టెంబర్
2025



# టిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టుల అభివృద్ధి మంత్రి తోనే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తోనే జీవిత భద్రత**





**మహేశ్వరం, సెప్టెంబర్ 26 ( నినాదం) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) అభివృద్ధి సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఐటి పరిశ్రమగా వాణిజ్య మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తోనే సాధ్యమని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహేశ్వరం గ్రంథాల చైర్మన్ సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రవీణ్ అన్నారు. మీడియా మిత్రులు ప్రత్యేక స్వాగతం పలుకుతూ పూల బొక్కే అందజేస్తూ, జ్యోతిని వెలిగిస్తూ పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలు శుభం గార్డెన్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి భారీగా జర్నలిస్టులు సోదరి సోదరులు మహాసభలకు హాజరయ్యారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కార మార్గాలు భవిష్యత్తు ప్రణాళికలపై మహాసభ చర్చించారు. ఈ సభలో ముఖ్యులుగా హాజరైన కార్తీక్ రెడ్డి, మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ,పలు నాయకులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గన్ను కంటే పెన్నుబలం చాలా గొప్పదని, భవిష్యత్తు ప్రవళిక మార్పు రావడం రాజకీయంగా అభివృద్ధి ఎలాంటి అవకతవకలు జరగకుండా ఫోర్త్ పిల్లర్ గా పనిచేస్తుందన్నారు. రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) ఎప్పటికప్పుడు వార్తను ముందస్తు చర్యలు తీసుకోవడం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అనుకూలంగా బలపేతంగా అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని మీడియా సంస్థ అన్ని రంగాల్లో రాణిస్తూ విజ్ఞాన పరిశోధన ప్రణాళిక బద్ధంగా ఎప్పటికప్పుడు వార్తను సేకరించి ముందస్తు చర్యలు తీసుకోవడం సమాజంలో రాజ్యాంగానికి ఫోర్త్ పిల్లర్ గా ఉన్న మీడియా స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులకు గూడు లేదు నెల నెల ఇంటి అద్దె పిల్లలు ఫీజులు కట్టలేక కుటుంబం కనీసం అవసరాలు తీర్చలేక సతమత అవుతున్నారన్నారు. కె ఎల్ ఆర్ జర్నలిస్టుల జీవిత భద్రత (ఇన్సూరెన్స్) చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే మాట్లాడి త్వరగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఆస్పత్రులు ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని జర్నలిస్టు పిల్లలకు విద్య సంస్థలు ప్రత్యేక కోటా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల మిత్రులు అధ్యక్షులు కార్యదర్శులు పెద్దలు అభిమానులు నాయకులు లచ్య నాయక్, ఆంగోత్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, బొక్క నరసింహ రెడ్డి, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

# నూతన వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలి

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కట్టుకోవాలన్నదే కళ. అలా కట్టుకున్న ఇంట్లో తమకు నచ్చినట్లుగా ఇంటి బయట, లోపల చూడముచ్చటైన ఇంటీరియర్స్ చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తుంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కస్టమర్ల అభిరుచులను ప్రతిబింబించేలా వైవిధ్యమైన డిజైన్లతో సృజన చాటుతూ నూతన వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సుదర్శన్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంచరీ మ్యాట్రెస్సెస్ అండ్ సోఫాస్ షో రూమ్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రముఖ భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిద్రపట్టని వారికి ఒక మంచి, సౌకర్యవంతమైన సెంచరీ మ్యాట్రెస్సెస్ తో నిద్రలేమిని తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు.

# నూతన ఒరవడితో సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తాం

**మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సహకార సంఘం మరింత అభివృద్ధి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని సెప్టెంబర్ 26 (నినాదం) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 87వ సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాలు ఆకాశమే హద్దుగా ఏ వ్యాపారమైనా చేయవచ్చని అన్నారు. ఇందులో భాగంగానే ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ గుంజపడుగు గ్రామ శివారులో 4 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారని అన్నారు. రూ.3.50కోట్లతో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా సంఘానికి సంవత్సరానికి సుమారు 50లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవి కాలాన్ని రెండు మార్లు పెంచి తమపై ఎంతో బాద్యతను పెంచిందని అన్నారు. బి గ్రేడ్ లో కొనసాగుతున్న మంథని సహకార సంఘం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఏ గ్రేడ్ లోకి వచ్చిందని అన్నారు. సహకార సంఘం పురోభివృద్ధికి తాము, తమ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. కరోనా లాంటి విపత్తు కాలం లో కూడా సహకార సంఘ ద్వారా రైతులకు ఏ ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం లో నూతన ఒరవడి సృష్టిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సహకార సంఘం ద్వారా గత సీజన్ లో కంటే ఈ సారి ఎక్కువగానే యూరియా అంది%శీ%చడం జరిగిందని అన్నారు. ఇతర ప్రాంతాల్లో యూరియా కొరత ఉన్నప్పటికీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ కొరత లేకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సంఘ జమఖర్చులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సంఘ చైర్మన్, కార్యదర్శి ఓపిగ్గా సమాధానాలు ఇచ్చారు. మొట్టమొదటి సారిగా సంఘానికి విచ్చేసిన ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, డైరెక్టర్ మేదరవేన ఓదెలు ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్. దాసరి లక్ష్మి-మొండయ్య. ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, టీజీఈఆర్సి సలహాదారు' శశిభూషణ్ కాచె, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, భూడిద గణేష్, బెజ్జంకి డిగంబర్, రామడుగు మారుతీ, నామని సుగుణ, నాగుల రాజయ్య, ఎరుకల ప్రవీణ్,గొల్లపల్లి శ్రీనివాస్,సాదుల శ్రీకాంత్, బడికెల లింగయ్య, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో బీరంగూడ లో బతుకమ్మ సంబరాలు

**మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం...**

**హింస,దాడులను అరికట్టడం కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి.**

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నాయిని లలిత**



**పటాన్ చెరువు. సెప్టెంబర్. 26(నినాదం) :** మనువాదాన్ని వ్యతిరేకిద్దాం ,మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం ,రంగురంగుల పూలతో ఊరు వాడన బతుకమ్మ ఆడుకుందామని, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాయిని లలిత అన్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం బీరంగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, మహిళలకు బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం,చదవనిద్దాం బతకనిద్దామంటూ బతుకమ్మ సంబరాలను ఘనంగా ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళలను వంటింటికి పరిమితం చేసే మనువాదాన్ని వ్యతిరేకించాలని,మహిళల హక్కుల కోసం భద్రత కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.మహిళలకు సమాన హక్కులు విద్య,వైద్యం, బాల్యవివాహల నిషేధం,ఆస్తి హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న హింస,దాడులను అరికట్టడం కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.ఈ బతుకమ్మ సంబరాల్లో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సునీత మండల నాయకులు సుజాత,మల్లేశ్వరి,పద్మావతి, సిఐటియు నాయకులు పాండురంగారెడ్డి,నరసింహారెడ్డి, జార్జ్,శ్రీనివాస్ రెడ్డి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# వికారాబాద్‌లో 32 శాతం అధిక వర్షం పాతం నమోదు

**పొంగి పోర్లిన వాగులు.. స్థంభించిన జనజీవనం**

**వికారాబాద్, సెప్టెంబర్ 26(నినాదం) :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో శుక్రవారం జనజీవనం స్థంభించింది. వాగులు పొంగిపోర్లయి. శుక్రవారం 44.4 మీ మీ, సాధారణం 6.0 మీ మీ కాగా సమగ్ర వర్షపాతం 839.1 నమోదైయింది.. సాధారణ వర్ష పాతం 632.6 కంటే 32 శాతం అధికంగా జిల్లాలో వర్షపాతం నమోదైయింది. మర్పల్లి, కోట్ పల్లి, బంటారం, కుల్క చర్ల మండలాల్లో సాధారణ వర్ష పాతం నమోదు కాగా మిగతా మండలాల్లో అధిక శాతం వర్ష పాతం నమోదైయింది. ఈ నేపథ్యంలో చాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో జనజీవనం స్థంభించింది. పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదనకు లోనైయ్యారు. ఇప్పటికే యూరియా సమయానికి లభించకపోవడంతో పంట బలహీన పడిన తరుణంలో ములిగే నక్కమీద తాటి కాయ పడ్డ ఛందంగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురువడంతో రైతులు ఖరీఫ్ పంటలపై ఆశలు వదులుకుంటున్నారు. లోతట్టు భూములో ఇప్పటికే పంటలు పాడవుతున్నాయని రెండు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు పంటలు నీట మునిగి మరింతగా పాడవుతున్నాయని పరిస్థితి తలుచుకుంటేనే ముద్దది గడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో కాగ్ననది పొంగి పోర్లింది అదే స్థాయిలో మూసి నది కూడా పరవళ్లు తొక్కింది. దీంతో పరిసర ప్రాంతంలోని పంటలు నీట మునిగాయి కొన్ని గ్రామాల్లో భూమి కోతకుగురైయిందని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. కోట్ పల్లి ప్రాజెక్ట్ నుండి తీవ్ర స్థాయిలో అలుగు పారింది. వరద నీరు వంతెనలపై నుండి పోరదంతో వాహనాలు రాకపోకడలు నిలిచి పోయాయి. గురువారం రాత్రంతా, శుక్రవారం పూర్తి పగటి పూట కూడా వర్షం కురిసింది. రోడ్ల పరిస్థితి అధ్వనంగా మారింది. చెరువులు, బావులు, కుంటలు నిండు కుండలుగా మారాయి. ఎక్కడ చూసిన వర్షపు నీరు కనిపించింది. అధిక వర్షాలతో అధికంగా అన్నదాతలకే అధిక నష్టం జరగటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైయింది.







# ఐలమ్మ ఆశయసాధనలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలి

**చిట్యాల శ్వేత ఐలమ్మ**



**పటాన్ చెరు సెప్టెంబర్. 26(నినాదం) :** భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎడ్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతా ఐలమ్మ అన్నారు. శుక్రవారం నాడు ఐలమ్మ 130 వ జయంతి పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్ ఆవరణలో బీరంగూడ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చిట్యాల శ్వేతా ఐలమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా నిలబడి పోరాడిన గొప్ప వీరభరిత చాకలి ఐలమ్మ అని వారి బాటలో ఐలమ్మ ఆశయసాధనకు నేటితరం ముందుకు నడవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె అన్నారు. దొరలకు భూస్వాములకు పెత్తందారులకు ఎదుర్కొడ్డి పోరాడిన గొప్ప త్యాగశీలి వీర వనిత చాకలి ఐలమ్మ అని యొక్క అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ ప్రాంతంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్దకి నన్ను ఆహ్వానించిన స్థానిక రజక నాయకులకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, బి ఆర్ఎస్ నాయకురాలు సునీత రాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్,కృష్ణ గౌడ్ స్థానిక రజక సంఘం నాయకులు పల్నాటి మహేష్, గోపాల్, ప్రమీల, మల్లేష్, రవి, విష్ణు స్థానిక రజక సంఘం నాయకులు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాల ఊరేగింపు నేడు ప్రారంభం

**ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారు తిరుగు ప్రయాణం**





**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 26 (సారంగాపూర్-దిలావర్పూర్) (నినాదం) :** తెలంగాణలోని అత్యంత శక్తివంతమైన దేవాలయాల్లో ఒకటైన శ్రీ అడెల్లి మహా పోచమ్మ దేవస్థానంలో నిర్వహించే వార్షిక 'గంగ నీళ్ల జాతర' ఈ శనివారం, సెప్టెంబర్ 27వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మహాలయ అమావాస్య తర్వాత వచ్చే ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లాతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అడెల్లి పోచమ్మ స్థల పురాణం ప్రకారం, ఈ ప్రాంతాన్ని పీడించిన తీవ్ర కరవు, అంటువ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పరమ శివుడి ఆదేశంతో అమ్మవారు ఇక్కడ కొలువుదీరినట్లు చరిత్ర చెబుతోంది. అందుకే ఈ తల్లిని భక్తులు కల్పవల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విశ్వసిస్తారు. ఏకశిలపై తన లిలిఏడుగురు అక్కచెల్లెళ్లు (సప్త కన్యలు)లిలితో కలిసి అమ్మవారు ఇక్కడ పూజలందుకుంటారు.

**జాతరలో ప్రధాన ఘట్టం - బంగారు ఆభరణాల ఊరేగింపు**

జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం అమ్మవారి బంగారు ఆభరణాల ఊరేగింపు. శనివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, అమ్మవారి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకువెళతారు. ఈ ఊరేగింపు సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామం నుండి బయలుదేరి, పొరుగున ఉన్న దిలవర్‌పూర్ మండలంలోని సాంగ్వి గ్రామం వద్ద పవిత్ర గోదావరి నది తీరానికి చేరుకుంటుంది. మార్గమధ్యంలో భక్తులు అమ్మవారి ఆభరణాలకు మంగళహారతులు సమర్పిస్తూ, డప్పు వాయిద్యాలు, కోలాటాలతో నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యాన్ని చాటుతారు.

**రేపు మధ్యాహ్నానికి తిరిగి రాక**

గోదావరి తీరంలో రాత్రంతా భజనలు, జాగరణలు నిర్వహించిన తర్వాత, ఆదివారం వేకువజామున ఆభరణాలను గోదావరి నది జలాలతో శుద్ధి చేస్తారు. అనంతరం, పవిత్ర గంగ జలాలను వెండి కలశాల్లో తీసుకుని, తిరిగి అడెల్లి గ్రామానికి బయలుదేరుతారు. అమ్మవారి ఈ తిరుగు ప్రయాణం ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు అడెల్లిలోని పోచమ్మ ఆలయానికి చేరుకుంటుంది. ఆలయం వద్ద తీసుకువచ్చిన గోదావరి జలాలతో అమ్మవారికి అభిషేకం చేసి, ఆభరణాలను అలంకరించిన తర్వాత ఈ రెండు రోజుల జాతర పూర్తవుతుంది. పంటలు బాగా పండాలని, గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని వేడుకుంటారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందాన్నిస్తుంది

**మంథనిలో దైవ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని టౌన్ సెప్టెంబర్ 26 (నినాదం) :** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందాన్నిస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుఅన్నారు. గురువారం రాత్రి మంథని పట్టణంలోని పలు దేవాల యాలను ఆయన సందర్శించారు. మొదటగా మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని తొమ్మిది రోజులపాటు నిరవధికంగా జరుగుతున్న భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మంత్రిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ లలితా దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం శ్రీ సీతారామ సేవాసదన్ అధ్యక్షులు కర్నే హరిబాబు, నిర్వాహకులు నల్లగొండ హరి, దుద్దిళ్ల గణపతి, కొల్లారపు శ్రీనివాస్, ఆలయ అర్చకులు పల్లి మురళీధర్ మంత్రిని సన్మానించారు. అనంతరం శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో సాయిబాబాను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో దైవ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందం కలిగిస్తుందని ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో తృప్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం తన ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, రెడ్డి సంఘ%శీ% అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి, పెంటరి రాజు, చొప్పకట్ల హనుమంతరావు తదితరులు ఉన్నారు.

# సీనియారిటీ ఆధారంగా అవకాశం కల్పించండి




**సిద్దిపేట నినాదం:** 190 జీవో సవరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27 చలో హైదరాబాద్ జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. ఐలయ్య కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా విభజన అనంతరం 317 అమలులో కొన్ని అన్యాయాలు జరిగాయని ఐలయ్య అన్నారు. జీవో 317లో భాగంగా మెదక్ జిల్లా మూడు జిల్లాలుగా విభజించారన్నారు. ఈ విభజన సమయంలో సీనియర్ ఉపాధ్యాయులు ఉమ్మడి మెదక్ జిల్లాలో పని చేస్తున్నారు. కానీ సీనియరిటి ఆధారంగా పోస్టింగ్ ఇవ్వడం వల్ల తన సొంత జిల్లా సిద్దిపేట రానందున మెదక్ జిల్లాలో రిటైన్ కాబడినారని తెలిపారు. వాస్తవానికి, వారు ఉద్యోగ రిత్యా సిద్దిపేట జిల్లాలో పని చేయాలి, వారు ఫస్ట్ ఆప్షన్ సిద్దిపేట ఇచ్చినారు కానీ వీరి సీనియార్టీ వచ్చే వరకే సిద్దిపేటలో ఖాళీలు లేవని మెదక్ కు రిటైన్ చేసినారని తెలిపారు. మూడు ఎంపికల్లో సిద్దిపేట జిల్లాను మొదటి (1వ) ఆప్షన్ గా ఎంచుకున్నా కూడా వారికి సిద్దిపేట జిల్లా కేటాయించలేదు. అయితే, వారి కంటే జూనియర్లను సిద్దిపేట మెదక్ రాక జూనియర్ సంగారెడ్డి వెళ్ళినా ఇప్పుడు ప్లేస్ మారిందని జూనియర్ అయినవారికి సిద్దిపేటకు అవకాశం కల్పిస్తున్నారనీ వాపోయారు. ప్లేస్ మారలేదని మెదక్ రిటైన్ అయిన వారికి అవకాశం కలిపించట్లేదు. జీవో 190 ప్రకారం, డిపార్ట్‌మెంటల్ రీ-ఆప్షన్లకు అవకాశం కల్పించడం జరిగిందని ప్రభుత్వం తెలిపినా, వాస్తవంగా వర్క్ ప్లేస్ మారిన వారికీ "షిఫ్టెడ్" లేదా "ట్రాన్స్ఫర్డ్"గా గుర్తించి అవకాశాలు కల్పించడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా జీవో 190ని సవరించి, మొదటి ఆప్షన్ పెట్టుకొని రాని వారందరి కూడా సీనియర్లకు 190 జీ. ఓ. లో అవకాశాన్ని కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని 18 సెప్టెంబర్ న మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంపత్,అశోక్, బాలరాజు, మల్లేశం, స్వప్న, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సకల సౌభాగ్యాలను ప్రసాదించే తల్లి ఆ జగన్మాత

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సకల సౌభాగ్యాలను ప్రసాదించే సిరులతల్లి, సకల సంపదలకు అధిదేవత ఆ జగన్మాత అని, ఆ తల్లి అనుగ్రహం ఉంటే అన్ని శుభాలే జరుగుతాయని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, సుప్రజ ప్రవీణ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, మధుకర్, శేఖర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
27 సెప్టెంబర్ 2025


# గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 26 (నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వర్తించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ట్రాన్స్ఫర్ట్ ,ఎన్నికల వ్యయ నిర్వహణ, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన నియమావళి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నోడల్ అధికారులుగా నియమించబడిన శాఖల అధికారులు వారి శాఖలో పనిచేసే సిబ్బంది సేవలను ఎన్నికలలో వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎక్కడ అపోహలకు తావివ్వ వద్దని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు కాగా గ్రామపంచాయతీ నోడల్ అధికారులుగా ఈ క్రింది అధికారులు నియమించబడ్డారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి, బిక్షపతి , బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ నోడల్ అధికారిగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి సుజాత, ట్రాన్స్ఫోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా ట్రాన్స్ఫోర్ట్ అధికారి లావణ్య, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారిగా నల్గొండ ఆర్డిఓ, సిపిఓ వై. అశోక్ రెడ్డి, ఎన్నికల వ్యయ నిర్వహణ నోడల్ అధికారిగా డిసిఓ పత్యా నాయక్, ఎన్నికల పరిశీలకుల నోడల్ అధికారిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వి. రమేష్ ,బ్యాలెట్ పత్రాల నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, హెల్ప్ లైన్ కంప్లైంట్స్ నోడల్ అధికారిగా జిల్లా జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నివేదికల నోడల్ అధికారిగా డిపిఓ కార్యాలయ ఏవో ఎస్ కృష్ణను జిల్లా కలెక్టర్ నియమించారు.

## వీరన్న నాయక్‌కు ఘన సన్మానం



**నల్లబెల్లి సెప్టెంబర్ 26 (నినాదం):** ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా సాధించిన కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర కార్యదర్శి, నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన అంగోత్ వీరన్న నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఉపాధ్యక్షుడు అంగోత్ ఫుల్ సింగ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ చరణ్ సింగ్, సీనియర్ నాయకులు మలోత్ నముకు నాయక్, జరుపుల రమేష్ నాయక్, రేలకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ డాక్టరేట్ సాధన ద్వారా మండలానికి గౌరవం చేకూరిందని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో సేవలో నిమగ్నం అవ్వాలని అభినందనలు తెలియజేశారు. అంగోత్ వీరన్న నాయక్ శ్రమ, అంకితభావం అన్ని కార్యకలాపాలకు ప్రేరణగా ఉంటుందని గుర్తుచేశారు. ఈ ఘన సన్మానం ద్వారా నల్లబెల్లి మండల ప్రజల కోసం విజ్ఞాన, సామాజిక సేవలో మార్గదర్శకత్వం కొనసాగేలా ఉందని నేతలు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న గ్రంథాలయ చైర్మన్



**మహాదేవపూర్ సెప్టెంబర్ 26, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గర్భ గౌరీ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రులలో ఐదవ రోజు శుక్రవారం మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి లు అమ్మవారిని దర్శించుకున్నారు. పూజారి చంద్రశేఖర్ వారితో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాన్ని అందజేసి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**మహాదేవపూర్ సెప్టెంబర్ 26 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు గ్రామానికి చెందిన మంద దుర్గయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కటకం అశోక్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇంటి గోడ కూలి దుర్గయ్య భార్య లక్ష్మి మృతిచెందగ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. దుర్గయ్య సైతం పక్షవాతంతో బాధపడుతున్నాడని దశదినకర్మల అనంతరం అతనిని ఆసుపత్రిలో చూపించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాగా ఈ విషయం అధికారులకు తెలుపగా వెంటనే స్పందించిన తహసిల్దార్ రామారావు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## గోడకూలి మహిళ మృతి





**మహాదేవపూర్ సెప్టెంబర్ 26, (నినాదం):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు గ్రామానికి చెందిన మంద లక్ష్మి అనే మహిళ భారీ వర్షానికి ఇంటి గోడ కూలి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో భారీ వర్షానికి ఇంటి గోడ కూలడంతో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందిందని, ఆమె భర్త దుర్గయ్య కు తీవ్రగాయాలు అయ్యాయని తెలిపారు. వారిని మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దుర్గయ్య కు చికిత్స చేసి మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అందజేశారు.

## రెవిన్యూ సదస్సులు, భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నలగొండ ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం) :** రెవిన్యూ సదస్సులు, భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూకు సదస్సులో వచ్చిన అప్లికేషన్లను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అక్టోబర్ 4వ రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. అసైన్డ్ , వక్ఫ్ , ఎండో మెంట్స్ భూములు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,లు పలు అంశాలపై రెవెన్యూ అధికారులకు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఆర్డీవోలు అశోక్ రెడ్డి,రమణా రెడ్డి,శ్రీదేవి,తహసిల్దార్‌లు, తదితరులు హాజరయ్యారు.

## అభివృద్ధిపై గ్రామాల్లో చర్చించేందుకు.. బహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధమా.?




**నలగొండ ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం):** బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి బహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధమేనా బిఆర్ఎస్ గిరిజన సంఘం నాయకులు సవాల్ చేశారు. శుక్రవారం స్థానిక రెడ్డి కాలనీ వల్ల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గిరిజన నాయకులు విమర్శించారు. గిరిజన యువకుడ్ని పరామర్శించకుండా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గురించి మాట్లాడే ముందు విమర్శించిన గిరిజన నాయకులు ఇప్పటి వరకు కనీసం గ్రామా పంచాయతి వార్డు సభ్యుడు గా అయిన ప్రత్యక్ష ఎన్నికలలో పోటి చేసి గెలిచారా.. గత సర్పంచ్ ఎన్నికలలో వారి స్వంత గ్రామములో మా %దీ=ా% అభ్యర్థి చేతిలో చిత్తు చిత్తుగా ఓడిపోయారు.. అది మరిచిపోయారా అని ప్రశ్నించారు.. గిరిజన సోదరులు ఎవరైనా వాళ్ళను నమ్మే పరిస్థితి ఉందా ? గిరిజనుల పేరు చెప్పుకుంటూ రాజకీయం చేస్తూ, పూటకో పార్టీ మారుతూ పబ్బం గడుపుకొనే గిరిజన ద్రోహులు జాగ్రత్త.. ఇంకొకసారి మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే మిర్యాలగూడ నడిబొడ్డున నిలదిస్తారు,... మీ పదవుల కోసం మా భాస్కర్ రావు పంచన చేరి , పదవినీ ఐదు సంవత్సరాలు అనుభవించి మరల ఇప్పుడు అధికార పార్టీలో చేరి నువ్వు మాకు నీతులు చెబుతారా ? ఖబడ్దార్ .. మీకు భాస్కర్ రావు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు, అవినీతి చేశారు అని చెప్తున్నారు, సిగ్గులేని మాటలు మాట్లాడుతూ నోరు అదుపులో పెట్టుకోండి.. లేకపోతే గిరిజన సమాజం మిమ్ములని క్షమించరు. మిర్యాలగూడ కూ ఎం చేశారని, చెప్తున్నావ్ ముందు మీ ఉరికి ఎం చేశారో.. తెలుసుకో.. గడిచిన సందర్భంలో ప్రాతినిధ్యం వహించిన ఎంపిటిసి నియోజకవర్గానికి ఎం చేశారో. చెప్తాము తెలుసుకో.. కొండ్రపోల్ గ్రామములో గడచిన తొమ్మిదిన్నరేళ్ళలో మాజీ ఆధ్వర్యములో 116 కోట్ల 39 లక్షల రూపాయల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ద్వారా అందిచిన ఉంచామన్నారు. అది తెలుసుకొని మాట్లడండి అని హెచ్చరించారు.. కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, బైరం సంపత్, అంగోతు హతిరాం నాయక్,కుందూరు వీరకోటి రెడ్డి, దారాగని వెంకటేశ్వర్లు, ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవ్య నాయక్, ధనావత్ ప్రకాష్ నాయక్,లావూరి శ్రీను నాయక్,ఆనంద్ నాయక్, దశ్రు నాయక్, సచిన్ నాయక్, పకిర నాయక్,రాంసింగ్ నాయక్,కుర్ర బీమా నాయక్,మాలవాత్ రవీందర్ నాయక్, బైరం గోపి , చిట్టిబాబు నాయక్, రమేష్ నాయక్, ముని నాయక్, అనిల్ నాయక్, లింగా నాయక్, బాల నాయక్, రఫీ భాయ్,చిన్నా నాయక్ తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం అవుతున్న జిల్లా యంత్రాంగం





**మహబూబాబాద్ సెప్టెంబర్ 26(నినాదం):** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో పురుషోత్తం, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల విధులు నిర్వహించనున్న రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రేనర్స్, శిక్షణ నోడల్ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులుబాధ్యతాయుతంగా, పారదర్శకంగా, ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా అప్రమత్తంగా, నిబంధనలకు అనుగుణంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ఆదేశించారు. ప్రతి ప్రశ్నకు ఎన్నికలకు సంబంధించిన గైడ్లైన్స్ లో పొందుపరచడం జరిగిందని ఎన్నికల విధులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉద్యోగులు మాస్టర్ ట్రేనర్స్, ల వద్ద తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించారు, వాటిని పూర్తిగా పరిశీలించి ఆమోదం తిరస్కరణ వివరాలు అన్ని స్పష్టంగా ప్రకటించాలని, సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పోలింగ్, కౌంటింగ్ సమయాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న రోడ్లు..



- ఇబ్బందుల్లో కాలనీ ప్రజలు
- రోగాలు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

**మిర్యాలగూడ సెప్టెంబర్ 26( నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల గొల్లగూడెం,మయూరి నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం పూడికలు తీయడం వల్ల వర్షపు నీరు రోడ్లపై చేరి చెరువులు తలపించేలా కనిపిస్తున్నాయని బిజెపి మిర్యాలగూడ పట్టణ ప్రధాన కార్యదర్శి కొంగరి వెంకటరమణ అన్నారు. ఈ మురికి నీరు నిలవడం వల్ల కాలనీవాసులు అందరూ రోగాల బారిన పడుతూ హాస్పటల్ పాలవుతూ జేబు లు ఖాళీ చేసుకునే పరిస్థితి నెలకొందని వర్షం పడిన ప్రతిసారి ఈ రోడ్లు చిత్తడిగా అవ్వుతున్నాయని, అండర్ గ్రౌండ్ పైప్ లైన్ కోసం ఎక్కడికక్కడ గుంతల మయం చేసి, పూడ్చకపోవడంతో వాన వస్తే కాలనీ మొత్తం మురుగునీరు తో నిండిపోయి ఇండ్లలోకి మురుగునీరు వచ్చి దుర్వాసన వెదజల్లోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా టౌన్ లో నుంచి వస్తున్న వర్షపు నీరు ఇక్కడి కాలువలో సరైన పూడిక తీయకపోవడం వలన రోడ్లమీద ప్రవహిస్తున్నాయి రోడ్ల మీద పడ్డ వర్షపు నీరు కాలువల పొంగిపొర్లుతూఉన్న నీటితో బయటకు వచ్చే నీరు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇంట్లో నుంచి బయటకు అడుగు పెట్టాలంటేనే విష సర్పాల తోటి అడుగు బయట పెట్టాలంటే జంకుతున్నారు. మునిసిపాలిటీ అధికారులు స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

- కోదాడ డివిజన్ షి టీం ఎస్సై మల్లేష్




**కోదాడ, సెప్టెంబర్ 26(నినాదం):** సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అవగాహన అవసరమని కోదాడ డివిజన్ షి టీం ఎస్సై మల్లేష్అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శుక్రవారం కోదాడ పట్టణంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలకు భద్రత ,రక్షణ, రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థులకు పోలీస్ కళా బృందాల చేత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ... ఆన్లైన్లో నగదు లావాదేవీలు జరిపేవారు నెలకొకసారి తమ పాస్వర్డ్ మార్చుకోవడం సురక్షితమని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ ద్వారా సమాచారం అడిగిన చెప్పవద్దని సూచించారు. నేరం జరిగిన వెంటనే బాధ్యతలు ఫిర్యాదు చేయకపోవడం వల్లే, నేరగాళ్లు చేలగేగిపోతున్నారని అన్నారు. ఎవరైనా మోసపోయినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేయడంతో మీ డబ్బు మీకు దక్కే అవకాశం ఉంటుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించవద్దని యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, పుట్టిన తేదీలను ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దని వ్యక్తిగత ఫోటోలను సైతం వాట్సాప్ లకు డీపీలుగా పెట్టుకోవద్దని ఆయన కోరారు. మహిళల భద్రతే తెలంగాణ పోలీసుల లక్ష్యమని దానిలో భాగంగా షీ టీములు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కిట్స్ ప్రిన్సిపాల్ గాంధీ, షీ టీం హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి , నాగేంద్ర బాబు, కిట్స్ కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అల్వాల వీరయ్య, మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 26(నినాదం):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి ఉపాధి కూలీలను ఆదుకోవాలని సిపిఎం మహబూబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆల్వాల వీరయ్య,ప్రభుత్వాన్ని మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు... శుక్రవారం రోజున సిపిఎం ఎల్లంపేట గ్రామ జనరల్ బాడీ సమావేశం అల్వాల పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ ఎల్లంపేట గ్రామంలో ఏప్రిల్ మాసంలో చేసిన ఉపాధి కూలీలకు రెండు వారాల నుండి నాలుగు వారాల డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది కాలయాపన చేస్తుందని పనులు చేసి ఐదు నెలలు దాటిన కూలీలకు డబ్బులు చెల్లించ కుండా కూలీలను అవస్థల గురిచేస్తుందని వారన్నారు. అదే విధంగా మరిపెడ మండల వ్యాప్తంగా వేల సంఖ్యలో కూలీలకు లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లులు నిలిచిపోయాయని వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి కూలీలు సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలు సైడ్ డ్రైనేజీ వ్యవస్థను వీధిలైట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న,శాఖ కార్యదర్శి తాడూరు వీరేంకులు,సిపిఎం గ్రామ నాయకులు అల్వాల పురుషోత్తం,చినబోయిన లాలయ్య,అలవాల కొమరయ్య, తాడూరి యాకయ్య,సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ బస్సు ప్రయాణికుల కోసం వినూత్న కార్యక్రమం

**చింతపల్లి, సెప్టెంబర్ 26( నినాదం):** దసరా పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల కోసం ఒక వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. దేవరకొండ డిపో కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేటి నుంచి అక్టోబర్ 6వ తేది వరకు సెమీ డీలక్స్, డీలక్స్,మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, నాన్ ఏసీ, తదితర అన్ని రకాల ఏసీ బస్సుల్లో ప్రయాణించి తమ టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ , అడ్రస్ రాసి ఆయా బస్ స్టేషన్ లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాక్సులలో వేయాల్సి ఉంటుందని తెలిపారు. నల్గొండ ఆర్టీసీ రీజియన్ పరిధిలో ముగ్గురు ప్రయాణికులను అక్టోబర్ 8న సాయంత్రం 4. 00 గంటలకు జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో "లక్కీ డ్రా" ద్వారా ఎంపిక చేసి విజేతలుగా ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి కింద రూ.25 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.15 వేలు, తృతీయ బహుమతి కింద రూ.10 వేల చొప్పున ముగ్గురు విజేతలకు నగదు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 27 సెప్టెంబర్ 2025


# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం):** నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉ ఒడేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ,హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

## సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం



**వేములవాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** కేంద్రమంత్రి బండి సంజయ్ ని వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ చైతన్యపురిలో శ్రీ మహాశక్తి ఆలయంలో కేంద్ర మంత్రిని కలిసి వేములవాడ లో నేడు జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజ్ కుమార్, బచ్చు వంశీ, వాసం మల్లేశం యాదవ్, జవ్వాజి శేఖర్, రేగుల శ్రీకాంత్, కీసర యశ్వంత్ ఉన్నారు/

# లీకేజీల భగీరథ

## వృధాగా పోతున్న నీరు.. పట్టించుకోని అధికారులు



**వేములవాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మిషన్ భగీరథ పైప్ లీకేజితో నీరు పక్కనే ఉన్న డ్రైనేజీలోకి వృధాగా పోతున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేములవాడ మూలవాగు బ్రిడ్జికి కొంత దూరంలోనే మొదటి బైపాస్ ప్రధాన రహదారి పక్కనే నెలల తరబడి మిషన్ భగీరథ పైప్ లీకేజి ఏర్పడి నీరు వృధాగా పోతున్న కనీసం పట్టించుకునే నాథుడే లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకేజికి మరమ్మతులు చేపట్టి నీరు వృధా కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# రాజన్న ఆలయంలో శాస్త్రీయ సంగీత కచేరి

**వేములవాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం స్వామివారి కల్యాణ మండపంలో శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించారు. కర్ణాటకకు చెందిన సంగీత యువ గాయకుడు రఘురామ్ మణికందన్ ప్రదర్శన ఇవ్వగా, మృదంగంపై వి. వెంకటేశ్, వయోలిన్‌పై పి. కౌండిన్య సంగీత సహకారం అందించారు. కచేరి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ వారిని శేష వస్త్రం తో సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.



# ఐలమ్మ పోరాటం నేటి యువతరానికి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

### రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్

**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం):** శుక్రవారం రోజున తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కీర్తిశేషులు చిట్యాల ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమం కరీంనగర్ జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా ఉండే నెహ్రూ యువ కేంద్రంలో జయంతి సభ నిర్వహించడమైనది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ , రెవెన్యూ డివిజన్ అధికారి మహేష్, వెనుకబడి తరగతుల కార్యనిర్వాహణాధికారి అనిల్ కుమార్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్, అధికారులు పాల్గొనగ ఈ సందర్భంగా జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాచకొండ నరేష్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, చిట్యాల ఐలమ్మ పోరాటం నేటి యువతరానికి మహిళా శక్తికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని పెత్తందారుల నుండి ఎంతోమందికి భూమిని పంపిణీ చేసిన విధానం మరియు వారి ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాటం సాగిన ఉద్యమ పంద మలిదశ తెలంగాణకు ఒక నాందిగా నిలిచిందని చెప్పకనే చెప్పవచ్చు, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఆమె పోరాటం నేటికీ ప్రతి సబ్బండ వర్గాలు తలుచుకునే ఉంటున్నారు ఇకనుంచి రజక సంఘం ఆమె అందించిన స్ఫూర్తి ఆశయం లను ముందుకు తీసుకుని పోతూ రజకులను అభ్యుదయం వైపు నడిపిస్తానని ఈ సభ ముఖంగా తెలపరుస్తున్నన్నారు.



# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**వేములవాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 130వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ కష్టాల్లో పెరిగిందన్నారు. చిన్నతనంలోనే తన కండ్ల ముందు అణచివేత, దోపిడీలను, పేదరికుల కష్టాలను, కఠోరమైన జీవనాన్ని, చూసిన చాకలి ఐలమ్మ చలించి, చిన్న వయసులోనే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. మహిళా చైతన్యం, సామాజిక న్యాయంకై ఐలమ్మ చేసిన పోరాటాలు, త్యాగాలు, విలువలను తెలంగాణ సమాజం ఎన్నటికీ ఏతరం వారు కూడ మరవవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు యేస తిరుపతి, మల్యాల దేవయ్య, కనపర్తి సుధాకర్, పోతారం రాజబోసు, సి హెచ్.రామస్వామి గౌడ్, సంకుర్తి భూమయ్య, దురిశెట్టి నాగరాజు, కనపర్తి శ్రీనివాస్, డాక్టర్ అంజయ్య, మూలికాల భాస్కర్, సంకూర్తి రాజయ్య, మ్యాన రాజేష్, ఎట్టెం సాయి కృష్ణ, ఎద్దండి రాము తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు, స్వావలంబనతో దేశాభివృద్ధి



**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం):** రాజ్యాంగ విలువలు, స్వదేశీ, స్వావలంబనతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని గోపు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ సప్తగిరి కాలనీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయం హాల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్ధంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని చెప్పారు. ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ, 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ గోపు శ్రీనివాస్ రెడ్డి , బస్తీ ప్రముఖ్ మధుసూదన్ రావు, రాజేష్, నగేష్ రెడ్డి, స్వయంసేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**వెల్గటూర్,సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రజక సంఘం మండల శాఖ , గ్రామ అధ్యక్షుడు మంచికట్ల శేఖర్, మల్యాల కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కారిణి,వీర వనిత,వీరోచిత పోరాటానికి మారుపేరు చాకలి ఐలమ్మ అని,పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ అని కొనియాడారు.కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ ఆజాది ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** బీసీ ఆజాది ఆధ్వర్యం లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బిసి ఆజాది ఫెడరేషన్ నాయకులు చిలకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ఆజాద్ ఫెడరేషన్ నాయకులు చిలుక మారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతి రేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి. నిజాం పాలనలో విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు ఆమెకు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించింది. ఐలమ్మ 1895లో జన్మించి, 1985 వరకు జీవించారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆమె పాత్ర ఎంతో ఉంది. ఆమె జయంతిని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది.

**ప్రారంభ జీవితం పరిస్థితులు**

జననం, చాకలి ఐలమ్మ 1895, సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా రామపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో జన్మించారు. వివాహం, ఆమె 14 ఏళ్ల వయసులో జనగామ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన నరసయ్యని వివాహం చేసుకున్నారు. ఆర్థిక నేపథ్యం, ఐలమ్మ ఒక ఆర్థికంగా వెనుకబడిన చాకలి (బట్టలు ఉతికే) కుటుంబానికి చెందిన వారు. భూ పోరాటంలో పాత్రవిస్నూర్ దేశ్‌ముఖ్ పై పోరాటం, తెలంగాణ ప్రాంతంలోని జమీందార్లైన విస్నూర్ దేశ్‌ముఖ్‌కి వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు ముఖ్య మైంది. ఆదాయ హక్కు, భూస్వాములు తమ భూమి లోని పంటను స్వాధీనం చేసుకునేవారు. అటువంటి సమయంలో, ఆంధ్ర మహాసభ సభ్యుల సహాయంతో, ఐలమ్మ తన పంటను కాపాడుకోవడం ద్వారా భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడింది. స్ఫూర్తి, ఈ ధీరమైన చర్య అనేక మందికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడ టానికి స్ఫూర్తినిచ్చింది.ఐలమ్మ ప్రాముఖ్యత మహిళా ధైర్యం, ఐలమ్మ ధైర్యం సామాజిక ఆధునిక పరిణామాల్లో స్త్రీల శక్తికి ప్రతీకగా నిలిచింది.తొలి భూ పోరాటం, ఆమె చేసిన పోరాటం తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికింది. ప్రభుత్వ గుర్తింపు, ఆమె చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది అని అన్నారు. వ్యవస్థపై తిరుగుబాటు చేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనమైన నివాళి అర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి సంఘ నాయకులు హుజురాబాద్ మండలం రజక సంఘం అధ్యక్షులు సుంకరి రాజమౌళి, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, బి.సి ఆజాద్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్ప కాయల సాగర్, హుజురాబాద్ మాజీ మార్కెట్ చైర్మను ఎడవెల్లి కొండల్ రెడ్డి బా.రా.సా పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, చంద్రగిరి కుమార్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకట్ గౌడ్, సందెల వెంకన్న వెంకన్న, శ్రీకాంత్, ఇప్పలపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయండి

## ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రులకు వినతి

### సానుకూలంగా స్పందించిన మంత్రులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** జమ్మికుంట, వీణవంక, ఇల్లందు కుంట మండలాలకు సంబంధించి జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబుకు మెమోరండం అందజేశారు లాయర్లు.శుక్రవారం రోజున హైదరాబాద్ నగరంలోని మినిస్టర్ క్వార్టర్స్ వారిని సుమారు 30 మంది లాయర్లతో కలిశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగళ పవన్ కుమార్,ఎభూషి లింగారెడ్డి,నక్క సత్యనారాయణ,మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతాల శ్రీనివాస్,రావిగంటి మధు బాబు,పిట్టల రాజేష్,అబ్బరవేణి రాజు,యంగల లింగమూర్తి,గూడేపు వంశీ కృష్ణ,గుండా వరప్రసాద్,మారపల్లి శ్రీధర్,దుడపాక శ్రీనివాస్,గోపరాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే సద్దుల బతుకమ్మ

## బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన మాజీ చైర్ పర్సన్

**వేములవాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరగనున్నాయి. తెలంగాణలోనే ఎక్కడా లేని విధంగా వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. తద్వారా ఆడపడుచులు అటు పుట్టినింట్లో, ఇటు మెట్టినింట్లో వేడుకల్లో సంతోషంగా పాల్గొంటారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు తరలి వచ్చిన మహిళామణులతో వేములవాడ లో సందడి మొదలైంది. పండుగ సందర్భంగా పలువురు వ్యాపారులు శుక్రవారం ఉదయం నుండే రంగు రంగుల పూలను తీసుకు వచ్చి విక్రయాలు మొదలు పెట్టారు. దీంతో మార్కెట్ ప్రాంగణం రంగు రంగుల పూలతో, వాటిని కొనుగోలు చేసేందుకు వచ్చిన ఆడపడుచులతో రద్దీగా మారింది. ఎటు చూసిన పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుండే మహిళలు బతుకమ్మను రంగు రంగుల పూలతో అందంగా ముస్తాబు చేసేందుకు సిద్ధమయ్యారు. సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మూలవాగులోని బతుకమ్మ తెప్ప వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. పరిసర ప్రాంతాలను చదును చేసి, బతుకమ్మ తెప్పను రంగులతో అలంకరించి, నీటితో నింపి సిద్ధం చేశారు. మరోవైపు గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మూలవాగు ప్రవహిస్తుండడంతో వాగులో, బతుకమ్మ తెప్పలో నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశారు.



**ఏర్పాట్లు పరిశీలించిన మాజీ చైర్ పర్సన్**

వేములవాడ పట్టణంలోని మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలోనే మహిళలకు అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో బతుకమ్మకు పెద్దపీట వేశారన్నారు. మహిళలకు ప్రధానమైన బతుకమ్మ పండుగకు ఏర్పాట్ల లో ఎలాంటి లోపం జరగకుండా చూడాలని స్థానిక అధికారులకు, ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, కొండ కనుకయ్య, ముద్ర కోల వెంకన్న, వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, గుడిసె సదానందం, అంజద్ పాషా, పైడి శ్రీనివాస్, చేపూరి రవి, సందీప్, ప్రేమ్ చారి తదితరులు ఉన్నారు.



# కేడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం):** శుక్రవారం రోజున కేడీసీసీ బ్యాంకు ప్రదాన కార్యాలయంలో టీసీసీబీఈఏ కరీంనగర్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిగా చైర్మన్ కొండూరు రవీందర్ రావు వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ తెలంగాణ ఆచారాలకు, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు,మహిళ ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ పింగలి రమేష్ , సీఈఓ . సత్యనారాయణ రావు , జిఎం లు శ్రీధర్, రియాజ్, డీజీఎం లు బ్రహ్మానందం, రోహిణి, ఏజీమ్ లు ఇంతియజ్ అలీ బేగ్, డైరెక్టర్ అలవాల కోటయ్య, పెద్దపెల్లి డీసీఓ శ్రీమాల, టీసీసీబీఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ప్రవీణ్ , జిల్లా యూనియన్ అధ్యక్షులు హన్మాంతారావు, యూనియన్ కార్యదర్శి రాజు, మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

శనివారం 27 సెప్టెంబర్ 2025




## రోడ్లు నాణ్యతతో వేగవంతంగా నిర్మించాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, గరిడేపల్లి, సెప్టెంబర్ 26(నినాదం):** శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో పలు గ్రామాల్లో రోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.రోడ్లు నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని మంత్రి అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు.గానుగ బండ నుండి పరెడ్డిగూడెం వరకు 2 కి. మీ దురాన్ని 1.40 కోట్లతో,గానుగ బండ నుండి హనుమంతుల గూడెం వరకు 3.5 కోట్లతో,5 కి. మీ దూరాన్ని నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు అలాగే కల్మలచెరువు గ్రామంలో కల్మలచెరువు నుండి దిర్శించర్ల - చివ్వారిగుడెం వరకు 4.6 కిలోమీటర్ల దూరాన్ని 3.5 కోట్లతో నిర్మించే రోడ్డుకు, కల్మలచెరువు నుండి గానుగబండ వరకు 4 కిలోమీటర్ల దూరాన్ని 2.8 కోట్ల నిర్మించే రోడ్డుకు,కల్మల చెరువు నుండి పాలకీడు సబ్ స్టేషన్ వరకు 6 కిలోమీటర్ల దూరాన్ని 4.2 కోట్లతో నిర్మించే రోడ్డుకు,కల్మల చెరువు నుండి బోత్తలపాలెం వరకు 5 కిలోమీటర్ల దూరం 3.5 కోట్లతో నిర్మించే రోడ్డుకు,సోమ్లాతండా వద్ద కల్మల చెరువు నుండి సోమ్లా తండా వరకు 1.2 కి మీ దూరాన్ని 84 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం దుర్గామాతను దర్శించుకొని మీరందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మంత్రి తెలిపారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాసులు,తహాసిల్దార్ బండ కవిత,పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య,సిఐ చరమంద రాజు, నాయకులు పైడిమర్రి రంగనాథ్, త్రిపురం అంజన్ రెడ్డి,పరమేష్,మూలగుండ్ల సీతారాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిని కలిసిన

# త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు

### మీకు న్యాయం చేసే వరకు నేను పోరాడుతా: రాజ్‌గోపాల్‌రెడ్డి

**మునుగోడు సెప్టెంబర్ 26 (నినాదం):** త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం రహదారి కింద మునుగోడు నియోజకవర్గం లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ పట్టణం, చౌటుప్పల్ మండలం, నారాయణ్ పూర్ మండలం, గట్టుప్పల్ మండలం, మర్రిగూడెం మాడలాలకు చెందిన భూ నిర్వాసితులు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసారు.దక్షిణ భాగంలో అలైన్మెంట్లు మార్చారని, దివిస్ కంపెనీ కి లాభం చేకూరేలా రైతుల పొట్ట కొడుతున్నారని రాజ్ గోపాల్ రెడ్డి కి తెలిపారు. భూ నిర్వాసితులు, భూమిపో తే జీవనమే పోతుందని, మాకు న్యాయం చేయాలని కోరుతూనే భూమికి భూమి ఇవ్వడమే మా నినాదం. అని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, భూమికి రైతుకు మధ్య బావోద్వేగ బంధం ఉంటుంది

**ఇది చాలా సున్నితమైన సమస్య**

భూమి కోల్పోతున్న బాధలో మీరు పడుతున్న ఆవేదనకు మీరు చేస్తున్న డిమాండ్లతో నేను ఏకీభవిస్తున్న !పార్టీ కంటే, ప్రభుత్వం కంటే ప్రజలే ముఖ్యం అనే బావనతో ఆలోచన చేస్తున్న భూ నిర్వాసితులకు న్యాయం చేయడానికి త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం రహదారి వెళ్తున్న నియోజకవర్గాల,శాసనసభ్యులతో కూడా మాట్లాడుతున్న ఈ విషయంలో అందరు ఎమ్మెల్యే లు ఆవేదనతో వున్నారు.అధికార పార్టీ లో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన మాట్లాడతా పదవి అంటే కిరీటం కాదు పదవి అంటే బాధ్యత !దర్మం వైపు న్యాయం వైపు ఉంటాడు రాజ్ గోపాల్ రెడ్డి సగం మునుగోడు నియోజకవర్గం త్రిబుల్ ఆర్‌లో కలుస్తుంది అలైన్



మెంటు మార్చడానికి కారణాలను రైతులకు వివరించి ఒప్పించి నిర్ణయం తీసుకోవాలి. ప్రతిపక్షాలు మిమ్మల్ని తప్పుతోవ పట్టిస్తున్నాయి మీకు న్యాయం చేసేవారి వైపు, మీకోసం కొట్లాడే వారి వైపు ఉండండి. 2017 లో శివన్నగూడెం ప్రాజెక్టు ను ప్రారంభించారు... కానీ పరిహారం మాత్రం 2023 లో నేను రాజీనామా చేసిన తరువాత పూర్తి చేశారు. త్రిబుల్ ఆర్ వెళ్లే నియోజకవర్గ ఎమ్మెల్యేలం అందరం కలిసి ముఖ్యమంత్రితో మాట్లాడుతాం. భూ నిర్వాసితులకు ఎన్ని పార్టీలు అయినా ఉండని, మీకు నాయ్యం చేయడానికే ప్రయత్నం చేస్తున్న చౌటుప్పల్ వరకు వచ్చేసరికి త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ దగ్గరికి తీసుకొచ్చారు. ఉత్తర భాగం లోనే అలైన్‌మెంట్ విషయంలో తప్పు జరిగింది.. ఇపుడు దక్షిణ భాగంలో కూడా ఆ తప్పు ను కొనసాగిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ మీకు న్యాయం చేసే వరకు నేను పోరాడుతానని అన్నారు.



## పరిమితికి మించి ప్రయాణించకూడదు

### ఆటో డ్రైవర్‌కు క్లాస్ పీకిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు సెప్టెంబర్ 26 (నినాదం):** పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. నారాయణపూర్ మండలం నుండి చౌటుప్పల్ వస్తున్న ఆటో డ్రైవర్ కి క్లాస్ పీకారు మునుగోడు శాసనసభ్యులు,కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.మునుగోడు నుండి చౌటుప్పల్ వస్తున్న రాజ్ గోపాల్ రెడ్డి, చిన్నపిల్లలు మహిళలతో పరిమితికి మించి ఆటోల ప్రయాణం చేస్తున్న ఆటో ను గమనించి తంగడపల్లి శివారు వద్ద ఆపారు. ఏదైనా జరగరానిది జరిగితే చిన్నపిల్లలు మహిళలు ప్రాణాలు కోల్పోతారని, మరోసారి ఇలా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే బాగోదని డ్రైవర్‌ని హెచ్చరించారు. వారు ప్రయాణికులతో మాట్లాడుతూ, పరిమితికి మించి ప్రయాణించకూడదని, సూచించారు.



## వంగర హాస్పిటల్లో స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియాన్

### వైద్య నిపుణుల చేత క్యాన్సర్ పరీక్షలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 26 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం రోజు స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ హారిక ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వంగర హాస్పిటల్ వైద్య అధికారిని డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్త్రీలకు సంబంధించిన బ్రెస్ట్ క్యాన్సర్, నోటికి అన్సర్ సర్వైకల్ క్యాన్సర్ లకు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వాతావరణ మార్పులు, మారిన జీవనశైలి లో భాగంగా ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన పెంచాలని అన్నారు. క్యాన్సర్ ను ప్రారంభ దశలో గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభం అవుతుందని డాక్టర్ హారిక తెలిపారు. శనివారం కూడా డెంటల్ సర్జన్ నిపుణుల చేత ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని డాక్టర్ రుబీనా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో చాకలి ఐలమ్మ జయంతి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 26 (నినాదం):** చాకలి ఐలమ్మ వారసత్వాన్ని, నాటి తెలంగాణ పోరాటంలో ఆమె చూపించిన తెగువను నేటి తెలంగాణ సమాజం కొనసాగించాలని రజక సంఘం మండల అధ్యక్షుడు గుడికందుల శంకరయ్య అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం రోజు చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంగళ్ళపల్లి జంపయ్య, పాల్గొనగా గుడి కందుల సంపత్, గుడి కందుల వీరస్వామి, తిరుపతి, మైనారిటీ నాయకుడు చాంద్ పాషా, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ జీవితం అందరికి ఆదర్శం

### శాసనసభ్యులు కాలే యాదయ్య





**చేవెళ్ళ సెప్టెంబర్ 26(నినాదం):** భూమి కోసం బుక్తికోసం అట్టడుగు వర్గాలకు హక్కులకోసం నిరంతరం పోరాడిన నిప్పుకనిక,చాకలి ఐలమ్మ జీవితం అందరికి ఆదర్శం అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.శుక్రవారం చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొనిచేవెళ్ళ మున్సిపాలిటీ కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కాలే యాదయ్య ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ"చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర" తెలంగాణ ప్రజలకు గర్వకారణం. భవిష్యత్ తరాలకు ఆమె ధైర్యసాహసాలు ప్రేరణనిస్తాయి,అన్యాయాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, రైతుల భూముల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవర సమత వెంకట్ రెడ్డి బండారు శైలజ ఆగిరెడ్డి, మార్పల్లి కృష్ణ రెడ్డి విగ్నేష్ గౌడ్ మధుసూదన్ రెడ్డి గుండాల రాములు రజక సభ్యులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు పంచ వేడుకల్లో మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** ఖిల్లా ఘనపురం మండలం సోలిపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శానాయపల్లి రవీందర్ రెడ్డి కుమారుల పుట్టు పంచ వేడుకల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు.మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మార్కెట్ మాజీ కమిటీ వైస్ చైర్మన్ టీనేటి బానేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పులేందర్ రెడ్డి, జాత్రు నాయక్, మాజీ సర్పంచులు రామ్ రెడ్డి, పీన నాయక్, శేఖర్ రెడ్డి,



శ్రీను నాయక్, రాఘవేందర్ రెడ్డి, జయకర్ రెడ్డి, బెస్త గోపాల్, ఆంజనేయులు గౌడ్, బాల్ రెడ్డి, కరీం, అంజిరెడ్డి, రాజారెడ్డి, దేవరశెట్టి మహేష్, జగదీశ్వర్ రెడ్డి, కేశవరెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఘనంగా శ్రీ దేవి శరన్నావరాత్రి ఉత్సవాలు



**కోదాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** అనంతగిరి మండలంలోని ఖానాపురం గ్రామంలోని గింజుపల్లి రమేష్ ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసినశరన్నవరాత్రి ఉత్సవాలు ఆజారామంగా కొనసాగుతున్నాయి.శుక్రవారం అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి రూపంలో దర్శనం ఇచ్చారు.కుంకుమ పూజ కార్యక్రమం వేద పండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పీటలపై దంపతులు కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 1000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**కోదాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఐలమ్మ విగ్రహానికి పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పారా సీతయ్య సత్తి బాబు, ఎర్నేని బాబు రజక సంఘం నాయకులు మరియు అన్ని పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చూపిన తెగువ మహిళ లోకానికి మేలుకొలుపు అన్నారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె చూపిన బాటలో నడవాలి అన్నారు. రజకుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పారా సీతయ్య, సత్తి బాబు, ఎర్నేని బాబు, నూనె సులోచన, పాలూరి సత్యనారాయణ, చింతా బాబు మాదిగ,సట్టు నాగేశ్వరరావు, పిల్లుట్ల కృష్ణయ్య, సట్టు ఎల్లయ్య, కోటయ్య, స్వామి, ఊల్లెందుల లింగయ్య, భూమా శ్రీను, నాగేందర్, రమణ తదితరులు పాల్గొన్నారు...

## అడవి జంతువుల దాడిలో భార్యాభర్తలు మృతి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26(నినాదం):** కొమరం భీం జిల్లా సిర్పూర్ (టి) మండలం అచ్చల్లికి చెందిన పశువుల కాపరులు దూలం శేఖర్, సుశీల దంపతులు అడవి జంతువుల దాడిలో మృతి చెందారు. ప్రతిరోజు పశువులను మేపడానికి వెళ్లేవారని, గురువారం పశువుల మేపడానికి వెళ్లి సాయంత్రం తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిర్పూర్ ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామస్తుల సహాయంతో అడవిలో గాలించగా అర్ధరాత్రి భీమన్న దేవాలయానికి సమీపంలో భార్య భర్తలు ఇద్దరు గాయాలతో శవాలై కనిపించారని సిఐ సంతోష్ కుమార్ తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు, అటవీ శాఖ అధికారులు సందర్శించారు. అడవి జంతువుల దాడిలో మృతి చెందిన దంపతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందిస్తామని కాగజ్నగర్ అటవీ శాఖ అధికారి సుశాంత్ తెలిపారు. వారికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కౌటాల సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# ఊర పందులకు ఆవాసాలుగా ఆర్ అండ్ ఆర్ నూతన భవనాలు

### ఇష్టారాజ్యంగా వాడుకొంటున్నారు పందుల యజమానులు

### లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించింది పందుల కోసమేనా..?

### అధ్వాన దుస్థితిలో కంపు కొడుతున్న

### అధికారులు కన్నెత్తి చూడని వైనం

**మల్హర్, సెప్టెంబర్ 26 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల - కాపురం ఓసిపి బ్లాక్ 01 కింద గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు అందజేసిన పునరావాస స్థలంలో సకల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం లక్షలాది రూపాయలు కేటాయించి ఆర్‌అండ్‌ఆర్ పునవాస స్థలంలో ఒక కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ భవనాలు అన్ని హంగులతో నిర్మాణం పనులు పూర్తి చేశారు. కాగా ఈ భవనాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పూర్తి చేశారో అంతే నిర్లక్ష్యంగా వదిలేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాది రూపాయల నిధులతో చేపట్టిన భవనాలు పందులకు ఆవాసాలుగా మారి దయనీయ పరిస్థితిలో ఉన్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ భవనాలపై పర్యవేక్షణ చేసే నాథుడే లేక ఊర పందులకు ఆవాసాలుగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు రాజుల సొమ్ము రాళ్ల పాలేన అని ఆరోపిస్తున్నారు. ఈ భవన నిర్మాణ పనులు పూర్తి కావడం కోసం అప్పటి కలెక్టర్, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి వేగంగా నిర్మాణం చేయడానికి కృషి చేస్తే ప్రస్తుత అధికారులు వీటి రక్షణ కోసం కనీస చర్యలు తీసుకోక పోవడం ఏమిటని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు ఆర్‌అండ్‌ఆర్ భవనాలను దుర్వినియోగం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

